# ప్రశ్న:

## "సంఘ సభ్యులు ఏకమై యుండవలెనా?"

# జవాబు:

తన చిత్తానికి లోబడి తనను అనుసరించే జనులందరు ఏకమైయుండాలని ప్రభువైన యేసు యోహాను 17లో ప్రార్థించారు: "మరియు నీవు నన్ను పంపితివని లోకము నమ్మునట్లు, తండ్రీ, నాయందు నీవును నీయందు నేనును ఉన్నలాగున, వారును మనయందు ఏకమైయుండవలెనని వారికొరకు మాత్రము నేను ప్రార్థించుటలేదు; వారి వాక్యమువలన నాయందు విశ్వాసముంచువారందరును ఏకమైయుండవలెనని వారి కొరకును ప్రార్థించు చున్నాను" (20, 21 వచ.). పౌలు కొరింథులోని క్రైస్తవులకు వ్రాసినప్పుడు సహోదరుల మధ్య ఐక్యతను గూర్చి వ్రాశాడు.

### మనము సహోదరులము

వారిలో ఒకరితోనొకరికి ఉండవలసిన సంబంధమేదో గ్రహింపజేయడానికి పౌలు ఆయా పద ప్రయోగాలను చేశాడు. పాపంనుండి బయటికి పిలువబడి, దేవుని యెదుట పరిశుద్ధమైన జీవితాలను జీవించడానికి సంబంధించి, వారు పరిశుద్ధులని పిలువబడ్డారు (1 కొరింథీ. 1:2). వారు ఒకరితో నొకరు భాగస్తులైయున్నదానికి సంబంధించి, ఒక్కశరీరములోని సాటి అవయవములని పౌలు వారిని వర్ణించాడు (1 కొరింథీ. 12:12, 27). తక్కిన వాటికంటెను ఎక్కువగా ఉపయోగించిన వర్ణన ఏదంటే – వారు ఒకే కుటుంబములో సభ్యులైయున్నారని, అలాగున వారు సహోదరులైయున్నారని. ఈలాగున అతడు వారిని కనీసం యిరవై సార్లయినా సంబోధించియుంటాడు (1:10, 11, 26; 2:1; 3:1; 4:6; 7:24, 29; 10:1; 11:33; 12:1; 14:6, 20, 26, 39; 15:1, 31, 50, 58; 16:15). మృతులలోనుండి లేపబడిన ప్రభువు "... అయిదు వందలకంటే ఎక్కువైన సహోదరులకు ఒక్క సమయమందే కనబడె"నని కూడా అతడు ప్రస్తావించాడు (1 కొరింథీ. 15:6), మరియు ఎఫెసులోని "సహోదరులందరు" కొరింథులోనున్న సహోదరులకు వందనములు తెలిపినట్టును ప్రస్తావించాడు (1 కొరింథీ. 16:20).

కొరింథులోని సహోదరులు ఒకే భౌతికమైన కుటుంబానికి సంబంధించినవారు కారు. "ప్రభువు యొక్క సహోదరులవలెను" అని పౌలు మాట్లాడినప్పుడు అతడు అక్షరార్థమైన కుటుంబాన్ని సూచించాడు (1 కొరింథీ. 9:5). "యాకోబు, మోషే, యూదా, సీమోను" అనే వారిని గూర్చి పౌలు ఆలోచిస్తున్నాడు (మార్కు 6:3), వారు యోసేపు మరియల కుటుంబంలో ప్రభువైన యేసు యొక్క సహోదరులైయున్నారు. భౌతికమైన కుటుంబంలో

ఉన్న బాంధవ్యము కొరింథులోని ఆత్మ సంబంధమైన దేవుని కుటుంబానికి ఏదో అంతరార్థ మైనదన్నట్టు పౌలు భావించినట్టున్నాడు.

(యోసేపు, మరియ – వారి పిల్లలు) అనే ఒక యింటివారిని కుటుంబం అనే దానికంటే విశాలమైన భావన ఏదంటే, ఒక మనిషి యొక్క సంతతివారిని కుటుంబం అనడం. ప్రతి యూదుడు తన కుటుంబం యొక్క ప్రారంభంగా అబ్రాహాము అనే ఒక మనిషిని చూస్తాడు (మత్తయి 13:9). అననీయ సౌలును "సహోదరా" అని పిలిచినప్పుడు (అపొ. 9:17), జాతీయ సంబంధంగా కుటుంబపు పద ప్రయోగాన్ని చేశాడు. సౌలు అననీయకు యూదా జాతికి చెందిన సహోదరుడు, మరియు అతని బాప్తిస్మం తరువాత అతడు అననీయకు ప్రభువునందు సహోదరుడు.

## మనము ఆత్మసంబంధమైన కుటుంబమైయున్నాం

మానవ ప్రకృతి సంబంధమైన కుటుంబం ఆ తరువాత జాతీయ కుటుంబం అనే ఉదాహరణల మీద, క్రైస్తవులందరు ఏకముగా ఆత్మసంబంధమైన కుటుంబంగా రూపొందుతున్నట్టు మాట్లాడడం పరిశుద్ధాత్మకు యిష్టమైయుంది. ఏ ఉదాహరణ పరిపూర్ణ మయ్యింది కాదు గాని, ఈ పోలిక అర్థ సహితంగా ఉంటుంది. ఆత్మ సంబంధమైన కుటుంబంలో, దేవుని భార్యగా తల్లి ఎవరూ లేరు గాని, తండ్రి మాత్రమే ఉన్నాడు (1 యోహాను 3:1), పెద్ద అన్న ఉన్నారు (రోమా 8:29), ఆ తరువాత సహోదరులు, సహోదరీలు ఉన్నారు (హెబ్రీ. 2:11).

ఆత్మ సంబంధంగా, దేవుని వాక్యమనే అక్షయ బీజంద్వారా (1 పేతురు 1:23), నీటి మూలంగాను ఆత్మమూలంగాను రెండవ సారి జన్మించి (యోహాను 3:5) నందున పాపులు దేవునిచే కనబడ్డారు (యాకోబు 1:18). జ్యేష్ఠుడైన సహోదరునికి వీరు సహోదరులును, సహోదరీలును అయ్యుంటారు; ఆయన వారిని అలా పిలవడానికి సిగ్గుపడరు (హెబ్రీ. 2:11).

## మనము ప్రేమచే కట్టబడియున్నాం

ఆరోగ్యకరమైన భౌతిక కుటుంబము సహోదర ప్రేమను ఎలా అనుభవిస్తుందో, ఆత్మ సంబంధమైన తన కుటుంబము ఆచరణలో ఉంచడానికిని, సహోదర ప్రేమయందు ఆనందించడానికిని దేవుడు సంకల్పించాడు. గ్రీకు పదం *philadelphia*, అంటే "సహోదర ప్రేమ" అని అర్థం. ఈ పేరుతో ఆసియాలోని ఏడు సంఘాల్లో ఒకటి ఉంది (ప్రకటన 3:7). "సహోదర ప్రేమ పట్టణమని" ఆమెరికాలోని మెట్రో పొలిస్ ఆ పేరును అంగీక రించింది. ఆశ్చర్యపోనవసరం లేనట్టు, ఫిలదెల్ఫియాను గూర్చి పరిశుద్ధాత్మ ఎక్కువగా వ్రాయించాడు:

> సహోదర ప్రేమ విషయములో ఒకనియందొకడు అనురాగముగలవారై, ఘనత విషయములో ఒకని నొకడు గొప్పగా ఎంచుకొనుడి (రోమా 12:10).

సహోదర ప్రేమను గూర్చి మీకు వ్రాయనక్కరలేదు; మీరు ఒకని నొకడు ప్రేమించుటకు దేవుని చేతనే నేర్పబడితిరి. ఆలాగుననే మాసిదోనియ యందంతట ఉన్న సహోదరులందరిని మీరు ప్రేమించుచున్నారు (1 థెస్స. 4:9-11).

సహోదర ప్రేమ *[philadelphia]* నిలువరముగా ఉండనీయుడి ... (హెబ్రీ. 13:1).

నిష్కపటమైన సహోదర ప్రేమ కలుగునట్లు, మీరు సత్యమునకు విధేయులవుటచేత మీ మనస్సులను పవిత్రపరచుకొనినవారైయుండి, యొకనినొకడు హృదయపూర్వకముగాను మిక్కటముగాను ప్రేమించుడి (1 పేతురు 1:22).

## మనము ఏకత్వాన్ని వెంటాడాలి

### ఏకత్వము మేలైనది మనోహరమైనది

సహోదరులు ఐక్యత కలిగి నివసించుట ఎంతమేలు! ఎంత మనోహరము!
అది తలమీద పోయబడి అహరోను గడ్డముమీదుగా కారి అతని అంగీల అంచువరకు
దిగజారిన పరిమళ తైలమువలె నుండును.
సీయోను కొండల మీదికి దిగి వచ్చు హెర్మోను మంచువలె నుండును.
ఆశీర్వాదమును శాశ్వత జీవమును అచ్చట నుండవలెనని యెహోవా సెలవిచ్చియున్నాడు
(కీర్తన. 133:1-3).

కొన్ని సంగతులు మనకు మేలైనవిగా ఉంటాయి గాని, మనోహరమైనవిగా ఉండవు: ఉదాహరణకు, పని (తీతు 3:14 చూడు), మరియు క్రమశిక్షణ (సామె. 13:24; హెబ్రీ. 12:11). కొన్ని విషయాలు మనోహరంగానే ఉంటాయి గాని అవి మనకు మేలుచేయవు. ఉదాహరణకు, “పాప భోగము” (హెబ్రీ. 11:25), నిద్రబోతుతనం, తిండిబోతుతనం (సామె. 6:10, 11; 23:21). తాను సుఖించిన ప్రతిదీ చట్ట విరుద్ధమైనది, అవినీతితో కూడింది, లేక క్రొవ్వజేసిందేనని ఒక వ్యక్తి అన్నాడు! ఒక విషయం మాత్రం మనకు క్షేమకరమైనది, ఆనందదాయకమైనదైయుంది: అది సహోదరులు ఏక హృదయము యేక ఆత్మయు కలిగి జీవించడం.

ఐక్యత యొక్క మనోహరత్వాన్ని చూచేలా మనకు సహాయం చేయడానికి, పరిశుద్ధాత్మ - సుగంధములుగల లవంగపట్ట, అచ్చమైన గోపరసము, నిమ్మగడ్డి నూనె ఉదాహరణగా ఉపయోగించాడు (నిర్గమ. 30:23-33). “సుగంధద్రవ్య మేళకుని పనియైన పరిమళ సంభారము” అభిషేక తైలమైయున్నది. యాజకునికి తప్ప మరి ఏ “నర శరీరము మీద” అది పోయకూడదు. ప్రతి యాజకునిచే విడిచి పెట్టబడిన పరిమళవాసన సహోదర ప్రేమకు సాటిగా పోల్చబడింది.

సహోదర ప్రేమను గూర్చిన పొగడ్తకు దావీదు రెండవ ఉదాహరణను ఉపయోగించాడు: (9, 200 అడుగుల ఎత్తు) హెర్మోను కొండనుండి కురిసే మంచు ఆవిరి అయ్యేటప్పుడు, దక్షణముగా 120 మైళ్ల పొగమంచువలె అది (2, 500 అడుగుల ఎత్తుకి) దిగుతోంది. యెరూషలేములోని యూదులు, తోటలలోను, పుష్పముల మీదను పడిన లేతగడ్డి మీద

కన్పించే మంచు బిందువులను చూచి అది మనోహరమైనట్టును, మేలైనట్టును భావిస్తారు. సహోదరులు కలిసి జీవిస్తూ, కలిసి పని చేస్తూ వారు ఉండవలసిన రీతిగనే ఉంటే, మంచిగా ఆలోచించే ఏ వ్యక్తియైనా అలాగే భావించవలసి యుంటుంది.

**జగడము అందవిహీనమైనదే**

సహోదరులు ఐక్యతగా కలిసి జీవించుతూ కలిసి పని చేయలేక పోవడమనే సొగసులేని తనం కయీను తన సహోదరుని చంపడంలోను, ఇరవైయేండ్ల ఇష్మాయేలు పాలు విడిచిన తన సహోదరుని ఎగతాళి చేయడంలోను కన్పిస్తుంది (ఆది. 4:8; 21:9). అలాగే, "ఏశావు తన సహోదరుని చంపగోరడంలోను కన్పిస్తుంది" (ఆది. 27:41), సహోదరుల మధ్య జగడం పుట్టించే వాడు యెహోవాకు అసహ్యుడు (సామెతలు 6:16–19). ఈలాటి హెచ్చరికలు, ఉదాహరణలు, ఉన్నా, "ఒకని నొకడు కరచుకొని భక్షించే" సహోదరులున్నారు (గలతీ. 5:15); "కపట సహోదరులు కూడా ఉన్నారు" (గలతీ. 2:4).

**వేరైయుండడం సమాధానకరంగా ఉండవచ్చు**

కలిసి ఉండడం ఎంతో ప్రాముఖ్యం, అయితే వేరయ్యేదాని కంటే హీనమైనది – పిల్లి – కుక్కలాంటిగా జీవించడం – ఒకనినొకడు కరచుకొని భక్షించుచుతూ, యిద్దరి ఆత్మలను పోగొట్టుకొనడం! బుద్ధిగల అబ్రాహాము, లోతు ప్రజలతో కలిసి ఉండాలని నిర్బంధం చేస్తే ఏమి సంభవించ బోతుందో ఎరిగినవాడై, స్నేహ భావంతో వేరవ్వడానికి సలహా యిచ్చాడు. "మనము సహోదరులము గనుక" ఏ పరిస్థితుల్లోనైనా జగడం రాకూడదని అతడు భావించాడు (ఆది. 13:8). వేరైయుండడమనేది ఆదర్శం కాదు, అయితే రెండు కీడులలో అది తక్కువైనది, దానిలోనుండి బయటపడడానికి అబ్రాహాము మేలైనది చేశాడు.

పౌలు బర్నబాల మధ్య "తీవ్రమైన వాదన కలిగినప్పుడు" (అపొ. 15:39), ఆ గొప్ప సహోదరుల మనస్సులు కలిసే మార్గం లేనప్పుడు, వారు వేరవ్వడంవలన ఎక్కువ మేలు జరిగింది. అలాగే, కొన్ని స్థానిక సంఘాలు ఒకరితోనొకరు దెబ్బలాడుకొనడానికి బదులు, కొన్ని సార్లు వేరవ్వడంవలన ప్రభువు పని బలంగా సాగడానికి వీలుంటుంది.

**నీతి వేరుగా ఉండగోరవచ్చు**

పై ఉదాహరణలో, వేరైయుండడానికి సరి, తప్పు అనే సూత్రం అవసరం లేకుండా పోయింది. కాని, ఏకమైయుండడం తప్పుగా ఉండే కొన్ని సంఘటనలున్నాయి. సంఘంలో నుండి ఒక వ్యక్తిని సహవాస బహిష్కరణ చేయడం కొరింథు సంఘానికి విషాదకరంగా ఉంది, అయితే అలాటి వ్యక్తిని సహవాసంలో ఉంచుకొనడానికి చెల్లించ వలసివచ్చిన వెల చాలా గొప్పది (1 కొరింథి. 5:13).

సున్నతిని గూర్చిన ప్రశ్న విషయంలో యెరూషలేములోని యూదులలోనుండి క్రైస్తవులైన వారితో పౌలు ఐక్యతగా ఉండగోరాడు. అందరికి అతడు అందరివంటివాడుగా ఉండడానికి ప్రయత్నించాడు (1 కొరింథీ. 9:22). అయినా, అన్యజనులలోనుండి క్రైస్తవులైనవారు సున్నతి పొందవలసిందిగా బలవంత పెట్టబడినప్పుడు మాత్రం, ఐక్యతగా ఉండడానికి

అయ్యే ఖర్చు విపరీతంగా ఉన్నట్టు తలంచాడు. అలా స్వాధికారంతో అడుగుతున్న సహోదరులకు పౌలు ఏ మాత్రమూ లొంగి పోలేదు: “సువార్త సత్యము మీ మధ్యను నిలుచునట్లు మేము వారికి ఒక్క గడియయైనను లోబడుటకు ఒప్పుకొనలేదు” (గలతీ. 2:5). నేడు, ఐక్యత అనే పేరుతో, బైబిలు క్లాసులు లేవు, సంఘం సహాయం చేసే చిల్డ్రన్స్ హోమ్స్ లేవు, సంఘ సహకారం లేదు అని సహోదరులు డిమాండ్ చేసినప్పుడు, వారు మానవ చట్టాలను చేసే వారౌతారు. తనకు అనుగ్రహింపబడిన స్వాతంత్ర్యములో సంఘము స్థిరముగా నిలిచి (గలతీ. 5:1 చూడు), విభజన వచ్చినా సరే – బైబిలు తరగతులు, అనాథల సహాయము, సంఘ సహకారంవలన జరిగే మంచిని వదులుకో కూడదు.

అలాగే, అబద్ధ బోధ విషయంలో, సహించడమనేది ఎంతవరకు సద్గుణమై యుంటుందో ప్రతి వ్యక్తి తనకు తానే నిర్ణయించుకోవలసిన అవసరముంది. పరలోకపు ఆజ్ఞను లేఖనానుసారంగా అమలుపరచవలసిన సమయం వస్తుంది: “సహోదరులారా, మీరు నేర్చుకొనిన బోధకు వ్యతిరేకముగా భేదములను ఆటంకములను కలుగజేయు వారిని కనిపెట్టి యుండుడని మిమ్మును బతిమాలుకొనుచున్నాను వారిలోనుండి తొలగిపోవుడి” (రోమా 16:17).

## “దురభిమానాన్ని” మనం మానుకోవాలి

1 కొరింథీలో స్పష్టంగా ఉన్న వర్తమానమేమంటే, ఆ పట్టణంలో ఉన్న దేవుని ప్రజలకు సువార్త ప్రకటించిన వారి పట్ల పక్షపాత బుద్ధి (దురభిమానం) ఉంది. “నేను పౌలువాడను, నేను అపొల్లోవాడను, నేను కేఫావాడను, మరియు నేను క్రీస్తువాడను” అంటూ వారు పక్షపాత బుద్ధిని కనుపరుస్తున్నారు (1 కొరింథీ. 1:12).

అలాటి “పక్షపాత బుద్ధి” తప్పే అయినా, ప్రసంగీకులు ప్రాముఖ్యమైనవారే. పరలోకపు సంకల్పం ప్రకారం వారు పాపిని (ప్రభువునొద్దకు) రక్షకునితో సంబంధం కుదుర్చువారై యుంటారు (రోమా 10:13–15). అయినా, సువార్తికులు తమలో తామే ముఖ్యము కానివారై యుంటారు. వ్యక్తిగతంగా, వారు కృపను ప్రసాదించలేరు. పౌలు యిలా వ్రాశాడు:

> అపొల్లో ఎవడు? పౌలెవడు? పరిచారకులే గదా. ఒక్కొక్కరికి ప్రభువనుగ్రహించిన ప్రకారము వారిద్వారా మీరు విశ్వసించితిరి. నేను నాటితిని, అపొల్లో నీళ్లుపోసెను, వృద్ధి కలుగజేసినవాడు దేవుడే. కాబట్టి వృద్ధి కలుగజేసిన దేవునిలోనేగాని, నాటువానిలోనైనను నీళ్లు పోయువానిలోనైనను ఏమియు లేదు (1 కొరింథీ. 3:5–7).

సరిగా సంగతులు ఎరుగని జనులు, క్రీస్తు ప్రభువును చూచేదానికంటే ఎక్కువగా, బలంగా బోధించగల సువార్తికుల వ్యక్తిత్వాలవైపు శతాబ్దాలలో గుండ కొట్టబడుతూనే ఉన్నారు.

## ముగింపు

క్రైస్తవులుగా, మన నమ్మకత్వాలు సువార్తికుని వైపుగాని లేదా మనం అభిమానించ డానికి పూనుకున్న నాయకుని వైపుగాని కాక, క్రీస్తు ప్రభువు మీదనే ఉంచాలి. క్రీస్తునందు

మన ఏకత్వం కేంద్రీకరింపబడడానికి గాను ప్రమాణం క్రొత్త నిబంధనలోని అపొస్తలుల బోధలో మాత్రమే కనుగొనగలం (అపొ. 2:42). అందులో మత సంబంధమైన సత్యమేదో, అబద్ధపు ఆత్మ ఏదో మనం నేర్చుకొంటాం (1 యోహాను 4:6). క్రొత్త నిబంధన నియమంలో మాత్రమే “విశ్వాస సంబంధమైన ఏకత్వం” సాధ్యమౌతుంది (ఎఫెసీ. 4:13). “మార్గము, సత్యము, జీవము”నైయున్న క్రీస్తును మనం కేంద్రంగా నిలుపుకోవాలి (యోహాను 14:6). దీన్ని ప్రాక్టికల్‌గా జరిగించాలంటే, “సువార్త సత్యమును గూర్చిన బోధను ఘనపరచాలి” (కొలస్సీ. 1:5).

**“విశ్వాసుల ఏకత్వం ప్రభువైన యేసు హృదయంలో**
**అతి ప్రియమైనదిగాను, అతి ప్రాముఖ్యమైనదిగాను**
**ఉండియుండాలి, లేకుంటే**
**తన మరణానికి ముందు రాత్రి ఆయన దాని కొరకు**
**ప్రార్థించియుండేవాడు కాదు.”**

**ఎడ్డీ క్లోయర్**